బీఆర్ఎస్‌లోకి 150 కుటుంబాలు

బీఆర్ఎస్‌లో చేరిన వారితో తెల్లం వెంకట్రావు, తాతా మధు

దుమ్ముగూడెం, నవంబర్ 17 : ముఖ్యమంత్రి కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్, వివిధ పార్టీలకు చెందిన సుమారు 150 కుటుంబాలు మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ భద్రాచలం అభ్యర్థి తెల్లం వెంకట్రావు, ఖమ్మం ఎమ్మెల్సీ, ఎన్నికల ఇన్‌చార్జి తాతా మధు సూదన్ సమక్షంలో వీరంతా పార్టీలో చేరడంతో వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం ఎంతో జరిగిందని, ఏజెన్సీ ప్రాంతంలో సైతం కేసీఆర్ హయాంలో అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందన్నారు. గత 55 ఏళ్ల కాలంలో జరగని అభివృద్ధి బీఆర్ఎస్ పదేళ్లకాలంలో చేసి చూపించిందని, మరోమారు బీఆర్ఎస్‌కు ఈ ప్రాంత అభ్యర్థిగా ఉన్న తనకు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపుతామన్నారు. మండల పరిధిలోని మద్దిసందీప్, నాగేందర్, కృష్ణారెడ్డి, గౌరారం సర్పంచ్ జ్యోతి ఆధ్వర్యంలో వీరంతా పార్టీలో చేరినందుకు సంతోషంగా ఉందని, పార్టీలో చేరిన వారంతా బీఆర్ఎస్ గెలుపు కోసం శ్రమించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసు లక్ష్మి, సీనియర్ నాయకులు సాగి శ్రీనివాసరాజు, అధికార ప్రతినిధి జానీపాషా, ఎండీ హలీంఖాన్, భద్రాచలం నాయకులు రమేశ్‌గౌడ్, మండల ఇన్‌చార్జ్‌లు వెంకటేశ్వర్లు, అప్పారావు, ఉపాధ్యక్షుడు తునికి కామేశ్, బింగి నాగేశ్వరరావు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ రోడ్‌షోకు భారీగా తరలిరావాలి

మాట్లాడుతున్న అన్నె సత్యనారాయణమూర్తి

దుమ్ముగూడెం, నవంబర్ 17 : భద్రాచలంలో ఈ నెల 19వ తేదీన జరుగనున్న మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు భద్రాచలానికి భారీగా తరలిరావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణ మూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రమైన లక్ష్మీనగరంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిగా మూడోసారి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. భద్రాచలం అభ్యర్థి తెల్లం వెంకట్రావు విజయాన్ని సీఎం కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. తెల్లం గెలుపు కోసం ప్రతిఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. లక్ష్మీనగరం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసు లక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, అధికార ప్రతినిధి ఎండీ జానీపాషా, ఉపాధ్యక్షుడు తునికి కామేష్, అపకా వీర్రాజు, సర్పంచులు మట్టా వెంకటేశ్వరరావు, సోడి జ్యోతి, కారం జయ, నూపా సుమిత్ర, సోడి కొండయ్య, భూక్యా చందు, కాటిబోయిన వెంకటేశ్వర్లు, గుండి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు సోడి తిరుపతిరావు, మడకం రామారావు, పూసం ధర్మరాజు, బూత్‌కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

చర్ల, నవంబర్ 17 : రైతుల నుంచి వానకాలం పంట వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చర్ల సొసైటీ కార్యదర్శి జిలానీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చర్ల, లింగాపురం, జీపీ పల్లి, కొయ్యూరు, ఉప్పరిగూడెం, దోసిళ్ళపల్లి గ్రామాల్లో నేటినుంచి ధాన్యం కొనుగోలు ప్రారంభించామన్నారు. ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్‌కు రూ.2203, సాధారణ రకం రూ.2183 చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. ధాన్యం తేమ శాతం 17 వచ్చేవరకు ఆరబెట్టి అందుబాటులో ఉన్న కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. స్థానిక వ్యవసాయాధికారి వద్ద నుంచి టోకెన్ తీసుకుని పట్టాదారు పాస్‌బుక్, బ్యాంక్ అకౌంట్ బుక్, ఆధార్‌కార్డు జిరాక్స్ వెంట తీసుకురావాలని తెలిపారు.

'ఆలంబన' పేరుతో పేదలకు చేయూత

భద్రాచలం, నవంబర్ 17 : రోడ్డు ప్రమాదాల్లో ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన పిల్లలను చేరదీసి వారి కుటుంబాలకు రోటరీ 'ఆలంబన' పేరుతో చేయూతనివ్వడం పూర్వజన్మ సుకృతమని తెలంగాణ రాష్ట్ర, గుంటూరు, ప్రకాశం జిల్లాల రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్ డాక్టర్ బూసిరెడ్డి శంకరరెడ్డి అన్నారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రోటరీ రివర్ సైడ్ సభ్యులు రోటరీ జిల్లా కార్యదర్శి గంజి సంపత్, డాక్టర్ రమేశ్‌బాబు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న 151, 152 బూత్ ఇన్‌చార్జి పెద్దినేని శ్రీనివాస్

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పడిశిరి శ్రీనివాస్, ఇతర నాయకులు

ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరికెల్ల తిరుపతిరావు

తెల్లంను భారీ మెజార్టీతో గెలిపించాలి

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

భద్రాచలం, నవంబర్ 17 : భద్రాచలం ఎమ్మెల్యే నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం భద్రాచలం మండల అధ్యక్షుడు అరికెల్ల తిరుపతిరావు ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వెంకట్రావును గెలిపించాలని, కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. 13సార్లు ప్రతిపక్ష పార్టీలకు అవకాశమిచ్చిన నియోజకవర్గ ప్రజలు ఈసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు మరే రాష్ట్రంలో కూడా అమలుకావడం లేదన్నారు. దివ్యాంగులు, వృద్ధులకు మనం వేలల్లో పింఛన్ ఇస్తుంటే కాంగ్రెస్‌పాలిత ప్రాంతాల్లో కేవలం వందల్లో ఇస్తున్నారని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి, బీఆర్ఎస్‌కే ఓటేయ్యాలని కోరారు.

కేసీఆర్‌తోనే అభివృద్ధి..

అన్నివర్గాల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని 151, 152 బూత్ ఇన్‌చార్జి పెద్దినేని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ తెల్లంను గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్ గెలిస్తే మరింత సంక్షేమం

బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు వస్తాయని ఆ పార్టీ నాయకుడు పడిశిరి శ్రీనివాస్ ఇంటింటి ప్రచారంలో ఓటర్లను కోరారు. దళితబంధు, గృహలక్ష్మి పథకాలతో సీఎం కేసీఆర్ గ్యాస్ సిలెండర్‌ను రూ.400కే అందజేస్తారని, ప్రతి ఇంటికి రూ.5 లక్షలు జీవిత బీమా ఏర్పాటు చేస్తారని, ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుందన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయ్యండి

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి భద్రాచలం ప్రజలు ఓటేయ్యాలని బీఆర్ఎస్ నాయకుడు నర్రా రాము పిలుపునిచ్చారు. శుక్రవారం ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఓటర్లకు సంక్షేమ పథకాల గురించి వివరించారు. అర్హులైన మహిళలకు నెలకు రూ.3 వేలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. వెంకట్రావును గెలిపించి భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని ఓటర్లను కోరారు.

కృష్ణాపురం ఎంపీటీసీ యాలం చిట్టిబాబుని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న తాతా మధు

దూసుకుపోతున్న 'కారు'

పర్ణశాల, నవంబర్ 17 : బీఆర్ఎస్ పార్టీ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతోంది. ప్రతిపక్షాలు పూర్తిస్థాయిలో ప్రచారం నిర్వహించకముందే దుమ్ముగూడెం మండలం బీఆర్ఎస్ నాయకులు మొదలుపెట్టారు. రెండో విడత కూడా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రతిపక్ష పార్టీలకు కంటినిండా నిద్ర లేకుండా చేస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.

బొల్లారంలో ముమ్మరంగా ప్రచారం

వాజేడు, నవంబర్ 17 : మండలంలోని మొరుమురు పంచాయతీలోని బొల్లారం గిరిజన గ్రామంలో సర్పంచ్ పూసం నరేశ్‌కుమార్ ఆధ్వర్యంలో ముమ్మరంగా బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భద్రాచలం అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. జడ్పీటీసీ తల్లడి పుష్పలత, ఎంపీపీ శ్యామల శారద, మాజీ ఎంపీటీసీ బత్తుల సాయి దేవి, ఉప సర్పంచ్ కోటేశ్వరరావు, నాయకులు కాంతి విజయ్, బత్తుల శ్రీనివాస్, కుర్సం రాంబాబు పాల్గొన్నారు.

ఇంటింటికీ బీఆర్ఎస్ నాయకులు

వెంకటాపురం(నూగూరు), నవంబర్ 17 : భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావును ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో వెంకటాపురం మండలంలోని వెంకటాపురం, చొక్కాల, మొట్లగుడెం గ్రామాల్లో శుక్రవారం మండల నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. నాయకులు గూడవర్తి నర్సింహమూర్తి, మండల అధికార ప్రతినిధి డర్రా దామోదర్, మండల ప్రధాన కార్యదర్శి పిల్లారశెట్టి మురళి, జాగర శాంతమూర్తియాదవ్, వీఆర్‌కే పురం సర్పంచ్ పూనెం శ్రీదేవి ఉన్నారు.

బీఆర్ఎస్‌లోకి ఎంపీటీసీ చిట్టిబాబు

వాజేడు, నవంబర్ 17 : మండలంలోని కృష్ణాపురం ఎంపీటీసీ యాలం చిట్టిబాబు శుక్రవారం భద్రాచలంలో ఖమ్మం ఎమ్మెల్సీ, భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జి తాతా మధుసూదన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇటీవల బాలసాని ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న చిట్టిబాబు సొంతగూటికి చేరారు.

ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నాయకులు నర్రా రాము, దారపునేని రాంబాబు

పర్ణశాల : చిన్నబండ్రేవు గ్రామంలో..

పర్ణశాల : సీతానగరం గ్రామాల్లో

వాజేడు : బొల్లారం గ్రామంలో..

వెంకటాపురం మండలంలో..

రామయ్యకు నిత్య కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

రామయ్యకు స్వర్ణ కవచాలంకరణ

భద్రాచలం, నవంబర్ 17 : భద్రాద్రి దివ్యక్షేత్రంలో శుక్రవారం మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5 కోట్లతో తయారు చేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచాలను ధరింపజేశారు. సీతారామ, లక్ష్మణమూర్తులు మరింత రమణీయంగా భక్తులకు దర్శనమివ్వడంతో మురిసిపోయారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు, నిత్య హోమాలు, నిత్య బలిహరణం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి నిత్య కల్యాణం జరిపించారు. భక్తులకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.